# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.18/2019 తేదీ. 11-02-2019

కామ్రేడ్స్,

1) ఎ.యు.ఎ.బి. పిలుపు మేరకు తేది. 18-02-2019 నుండి బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగు 3 రోజుల సమ్మెను జయప్రదం చేయాలని కోరుచున్నాను. తేది. 30-01-2019 మరియు 31-01-2019 తేదీలలో అడిషనల్ సెక్రటరీ డి.ఒ.టి.తో ఎ.యు.ఎ.బి. నాయకులు చేసిన చర్చలు ఫలప్రదం కాలేదు. ఎ.యు.ఎ.బి. నాయకులు పలు దఫాలుగా చర్చలు జరిపిన తరువాత థర్డ్ వేజ్ రివిజన్ సమస్య పరిష్కారం కాగలదని ఆశించాము. కానీ కాలేదు. థర్డ్ పి.ఆర్.సి / వేజ్ రివిజన్‌పై చాలా విషయాలు ఇదివరకే తెలియజేశాను. ఈ మధ్యలో ఐ.ఐ.ఎం. అహ్మదాబాద్ నుండి కొన్ని సూచనలు కూడా వచ్చినవి. అవి బి.ఎస్.ఎన్.ఎల్.ను బాగుపర్చడానికి సూచించిన, అందులో కొన్ని అనుకూలంగా ఉన్నవి. కానీ చాలా సూచనలు వ్యతిరేకముగా వున్నవి. దానిలో ముఖ్యంగా పదవీ విరమణ వయస్సును తగ్గించుట, వి.ఆర్.ఎస్. ఇచ్చుట, బి.ఎస్.ఎన్.ఎల్.ను ముక్కలు ముక్కలుగా చేయుట కలవు. అయినప్పటికీ వీటన్నిటిపై తేది. 05-02-2019న జరిగిన టెలికం కమీషన్ సమావేశంలో వివరంగా చర్చకు రాలేదని తెలిసింది. తిరిగి తేది. 21-02-2019న జరుగు సమావేశములో చర్చించవచ్చని తెలిసింది.

మన కంపెనీ నష్టాల్లో ఉన్నదని అందరికీ తెలుసు దానికి కారకులు ఎవరో కూడా మనందరికీ తెలుసు. ఎ.యు.ఎ.బి. నాయకులతో తేది. 30-01-2019న అడిషనల్ సెక్రటరీ గారు 5% ఫిట్‌మెంట్‌తో పే రివిజన్ ఇస్తానని చెప్పిన అతను తిరిగి తేది. 31-01-2019న అది వీలుకాదని చెప్పినారు. కావున ఇటువంటి విపరీత పరిస్థితులలో ఎ.యు.ఎ.బి. నాయకులు తీవ్రంగా చర్చించి, బి.ఎస్.ఎన్.ఎల్. బాగుపడడానికి తీసుకోవలసిన చర్యలను కూడా పొందుపరుస్తూ తేది. 01-02-2019న 8 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సమ్మె చేయడం చాలా అవసరమని గుర్తించాలి. బి.ఎస్.ఎన్.ఎల్. బాగుపడాలన్నా, కార్మికులకు 10 సం॥ల తర్వాత రావలసిన థర్డ్ పి.ఆర్.సి/పే రివిజన్ సాధించుటకు సమ్మెను విజయవంతం చేయాలని మరో సారి కోరుచున్నాను. అదే విధంగా తేది. 11-02-2019 నుండి 15-02-2019 వరకు వీధి సమావేశాలు నిర్వహించి, బి.ఎస్.ఎన్.ఎల్.ను మూసివేయడానికి చేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వాన్ని ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. నీతి అయోగ్ కూడా బి.ఎస్.ఎన్.ఎల్.కు వ్యతిరేకంగా పనిచేస్తున్నది. దీని కుటిల నీతిని మనం తీవ్రంగా ఖండించాలి. నీతి అయోగ్ ఇలా తెలియజేసింది

1. **బి.ఎస్.ఎన్.ఎల్. మొత్తాన్ని మూసివేయాలంటే ఎంత ఖర్చు అవుతుంది?**
2. **బి.ఎస్.ఎన్.ఎల్.లో డిస్ ఇన్వెస్టు మెంట్ చేస్తే ప్రభుత్వానికి ఎంత లాభం వస్తుంది?**
3. **బి.ఎస్.ఎన్.ఎల్.ను బాగు పర్చాలంటే ఎంత డబ్బు కావాలి?**

అని అడిగినట్లుగా తెలిసింది. కావున ఈ విపత్కర పరిస్తితి ఎదుర్కోవడానికి అందరం కలిసి కట్టుగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉన్నది. తేది. 18-02-2019 నుండి జరుగు సమ్మెను జయప్రదం చేసి, మన సమస్యలను పరిష్కరించుకోవడానికి మార్గం కనుగొనవలసిన బాధ్యత మనందరిపై ఉన్నది.

2) తేది. 18-01-2019న వరంగల్ జిల్లా 6వ వార్షిక సమావేశం జనగాం పట్టణములో కా॥ బి. సమ్మయ్యగారి అధ్యక్షతన జరిగినది. కా॥ పి. రామారావు జిల్లా కార్యదర్శి వార్షిక నివేదిక మరియు జమా-ఖర్చుల నివేదికను సభ ఆమోదానికి ఉంచారు. సభ ఆ నివేదికను మార్పులు లేకుండా ఆమోదించినది. ముఖ్యంగా ఈ సమావేశములో వరంగల్ జిల్లా మేనేజర్ గారు ఎన్.ఎఫ్.టి.ఇ. కార్మికుల సమస్యలు పరిష్కరించుటలో వివక్షత చూపుతున్నారని సభ్యులు తెలియజేశారు. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శితో సహా కా॥ బుచ్చి రెడ్డి సర్కిల్ ఉపాధ్యక్షులు మరియు జిల్లాలోని సభ్యులందరూ హాజరైనారు. ఈ సమావేశంలో కా॥ బి. సమ్మయ్య, జిల్లా అధ్యక్షులుగా, కా॥పి. రామారావు జిల్లా కార్యదర్శిగా, మరియు కా॥ యం.ప్రకాశ్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఇదే సమావేశంలో జనగామ బ్రాంచ్ వార్షిక ఎన్నికలు జరిగినవి. దానికి కా॥బి. యాదగిరి అధ్యక్షులుగా, కా॥ఎ. ఎల్లయ్య టి.టి.బ్రాంచ్ కార్యదర్శిగా, కా॥ ఎస్. రాములు కోశాధికారిగా ఎన్నికైనారు.

కా॥ జి. మహేందర్ రెడ్డి టి.టి. సర్కిల్ యూనియన్‌కు రూ. 2000/-లు విరాళంగా ఇచ్చారు. మరియు కా॥ యం. ప్రకాశ్ ఓ.ఎస్. గారు కూడా రూ. 2000/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళంగా ఇచ్చారు. అదే విధంగా కా॥ యం. రాంనారాయణ జె.ఇ. గారు రూ. 500/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళంగా ఇచ్చారు. వీరికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

3. తేది. 20-01-2019న మహబూబ్‌నగర్ జిల్లా మేనేజర్ కార్యాలయ ఆవరణలో కా॥ రాజరత్నం గారి అధ్యక్షతన సమావేశము నిర్వహించనైనది. దీనిలో జిల్లా కార్యదర్శి కా॥ ఆంజనేయులు గారు సొసైటీ ఎన్నికలో ఎన్నికైన డైరెక్టర్లందరినీ ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి సర్కిల్ కార్యదర్శితో పాటు సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గారు కూడా హాజరై నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్కిల్ కార్యదర్శిగారు మాట్లాడుతూ థర్డ్ వేజ్ రివిజన్‌పై కొన్ని సమస్యలు ఉన్నాయని, అవి తొందరగా పరిష్కారం కాగలవని కూడా తెలియజేశారు. అదే విధంగా బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితిపై కూడా వివరణ ఇవ్వడం జరిగింది. ఈ మధ్యలో ముఖ్యంగా ఉద్యోగుల జీతాలనుండి రికవరీ అయిన డబ్బు సంబంధిత హెడ్స్‌కు వెళ్ళడం లేదు ఇది చాలా విచారకరమైన పరిణామం అని కూడా తెలియజేయడం జరిగింది. కా॥పి. ఆంజనేయులు జిల్లా కార్యదర్శి **ఒక మైక్ సెట్**ను సర్కిల్ యూనియన్‌కు విరాళంగా ఇచ్చారు. వీరు ఇది వరకు కూడా ఒక రివాల్వింగ్ ఫ్యాన్‌ని కూడా సర్కిల్ యూనియన్‌కు విరాళంగా ఇచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శికి, అధ్యక్షులకు మరియు కార్మికులందరికి పేరు పేరున సర్కిల్ యూనియన్ కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తున్నది

4. తేది. 04-02-2019న ఆస్మాన్ మహల్‌లో హైదరాబాద్ జిల్లా రెండవ వార్షిక సమావేశము కా॥ యం. విఠల్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశాలకు జిల్లాలోని అన్ని బ్రాంచుల నుండి సుమారుగా 200కు పైగా సభ్యులు హాజరైనారు. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శి, అధ్యక్షులతో సహా ప్రధాన కార్యదర్శి, కా॥ చండేశ్వర్ సింగ్ గారు ముఖ్య అతిధులుగా హాజరైనారు. కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి గత సమీక్షా కాలంలో జరిగిన కార్యకలాపాలపై నివేదికను సభ ఆమోదానికి సమర్పించినారు. అదే విధంగా గత సమీక్షా కాలానికి జమా ఖర్చుల నివేదికను కూడా సభ ఆమోదానికి సమర్పించారు. సభ ఎటువంటి సవరణలు లేకుండా ఆమోదించింది. ఆ తరువాత ప్రధాన కార్యదర్శి గారు సుదీర్ఘ ప్రసంగం చేసినారు. ముఖ్యంగా బి.ఎస్.ఎన్.ఎల్. ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా వివరించారు. బి.ఎస్.ఎన్.ఎల్./డి.ఒ.టి. అధికారులతో చర్చిస్తున్న విషయాలను కూడా వివరించారు. సర్కిల్ కార్యదర్శి గారు తెలుగులో ప్రసంగిస్తూ మూడవ వేజ్ రివిజన్‌పై ఉన్న పరిస్థితిని మరియు బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితిని సవివరంగా సభ్యులకు తెలియజేశారు. ఈ సమావేశాలకు వరంగల్, సంగారెడ్డి, ఖమ్మం, మహబూబ్‌నగర్, సర్కిల్ ఆఫీస్ జిల్లా కార్యదర్శులు మరియు సేవా జిల్లా కార్యదర్శి కూడా హాజరై తమ సందేశాన్ని ఇచ్చారు. కా॥ ఎం.విఠల్ జిల్లా అధ్యక్షులుగా, కా॥వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శిగా, కా॥జె.లక్ష్మయ్య కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. జిల్లా కార్యదర్శి వందన సమర్పణతో సమావేశాలు ముగిసినవి.

5) తేది. 21-01-2019న కా॥పి. రమేష్ ఒ.ఎస్. గారు తన పదవీ విరమణ (~~23-02-2018~~ 31-01-2019) సందర్భముగా జిల్లాలో నున్న అధికారులకు, మిత్రులకు మరియు తోటి కార్మికులకు మధ్యాహ్న భోజనం ముషిరాబాద్ ఎక్స్చేంజ్ ఆవరణలో ఏర్పాటు చేశారు.

ఎ) శ్రీమతి లక్ష్మీ వైద్యనాథ్ సీనియర్ అకౌంటెంట్ సర్కిల్ ఆఫీస్ గారు ఈ నెల తేది. 28-02-2019న పదవీ విరమణ చేస్తున్నారు. ఈ సందర్భముగా ఆవిడ గారు తేది. 08-02-2019న ఇచ్చిన మధ్యాహ్న భోజన విందుకు కా॥ ~~ఇస్మాల్~~ ఇస్లాం అహ్మద్, ఆల్ ఇండియా ప్రెసిడెంట్ మరియు కా॥ చందేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శి గారు హాజరైనారు.

6) హైదరాబాద్‌లోని సెంట్రల్ కోర్టు హోటల్‌లో తేది. 09-02-2019 మరియు 10-02-2019న సర్కిల్ కార్యదర్శుల సమావేశములు ఘనంగా జరిగినవి. వీటికి కా॥ ఇస్లాం అహ్మద్ గారు అధ్యక్షులుగా వ్యవహరించినారు. కా॥చందేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శి గారు మాట్లాడుతూ తేది. 18-02-2019 నుండి జరుగు మూడు రోజుల సమ్మెను జయప్రదం చేయాలని సర్కిల్ కార్యదర్శులందరికి పిలుపునిచ్చారు. బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికుల సమస్యలైన థర్డ్ పి.ఆర్.సి. సాధించుటకు ఈ పోరాటం ఎంతైనా అవసరమనీ నొక్కి వక్కాణించారు. అదే విధంగా బి.ఎస్.ఎన్.ఎల్. ఉనికిని కాపాడుటకు కూడా మనందరి బాధ్యత అని తెలియజేశారు. తెలంగాణ సర్కిల్ కార్యదర్శి మరియు ఆహ్వాన సంఘం వారు సర్కిల్ కార్యదర్శులందరినీ ఘనంగా సన్మానించారు. ఈ రెండు రోజుల సమావేశానికి కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి హైదరాబాద్ మరియు వారి సహచరులు అలుపెరుగకుండా సేవలందించి అందరి మన్ననలను పొందారు. సహకరించిన వారందరికీ కృతజ్ఞతాభివందనలు. రెండవ రోజు నజరిగిన సమావేశంలో కొన్ని తీర్మానాలు కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు.

**కా॥ జి. కృష్ణారెడ్డి సర్కిల్ సహాయ కార్యదర్శులు ఒక లక్ష రూపాయలు ఆల్ ఇండియా యూనియన్‌కు విరాళంగా ఇవ్వడం జరిగింది. ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు మరియు సర్కిల్ కార్యదర్శులందరు కూడా కా॥ జి. కృష్ణారెడ్డిని అభినందించారు. తెలంగాణ సర్కిల్ కార్యదర్శి గారు కూడా వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.**

*ఉద్యమాభివందనములతో...*

ఎ.రాజమౌళి

**(ఎ.రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.